

# విభారె
## తెలుగు దినపత్రిక
## VIBHARE TELUGU DAILY





PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి మంగళవారం 25-08-2026 సంపుటి : 08 సంచిక 68 పేజీలు : 8 వెల : రూ 3-00

# హైబ్రీడ్ మెయిజ్ విత్తనాలను ఆవిష్కరించిన సీఎం చంద్రబాబు నాయుడు



ఏలూరు,ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సోమవారం ఏలూరు జిల్లా నూజివీడు నియోజకవర్గం ముసునూరులో పర్యటించారు. ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, గవర్నర్ అబ్దుల్ నజీర్ తో కలిసి గార్మె పాప్ కార్నికా నాన్–ఉ ఓ పాప్‌కార్న్ మొక్కజొన్న హైబ్రిడ్ విత్తనాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఫ్యాక్టరీని, పాప్ కార్న్ తయారీ విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు నారా లోకేష్, పార్థసారధి, అచ్చెన్నాయుడు, గార్మె పాప్ కార్నికా ఎండీ ఎస్‌బీపీ పట్టాభిరామారావు , అధికారులు పాల్గొన్నారు.చంద్రబాబు మాట్లాడుతూ రైతులపై ఉన్న ప్రేమ, అభిమానంతో ఏలూరు జిల్లాకు వచ్చి రైతులు పండిస్తున్న జన్యుమార్పిడి జరగని మొక్క జొన్న విత్తనాలను ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ ఆవిష్కరించారు. గార్మె పాప్ కార్న్ సంస్థ భారత నేలపైనే దేశీయంగా జన్యుమార్పిడి జరగని విత్తనాలను రైతులతో కలిసి ఉత్పత్తి చేస్తోందని అన్నారు.మన నూజివీడు గడ్డ నుంచే పండే పాప్ కార్న్ మొక్క జొన్న దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాలతో పాటు ఇతర దేశాలకూ ఎగుమతి అవుతుంది. గార్మె పాప్ కార్న్ దేశంలోనే అతిపెద్ద పాప్ కార్న్ ఉత్పత్తి సంస్థగా అవతరించింది. ఈ సంస్థ ప్రతినిధుల్ని అభినందిస్తున్నాను 17,500 మంది రైతులతో 40 వేల ఎకరాల్లో ఈ నాన్ జీఎం హైబ్రీడ్ మొక్క జొన్న ఉత్పత్తి చేస్తున్నారు. నూజివీడు సమీపంలోని ముసునూరు వద్ద దేశంలోనే అతిపెద్ద పాప్ కార్న్ ప్రాసెసింగ్ ప్లాంట్ను ఏర్పాటు చేశారు. దేశవ్యాప్తంగా పాప్ కార్న్ ఉత్పత్తిలో 70 శాతం వాటాను కలిగి ఉన్న గార్మె సంస్థకు అభినందనలని అన్నారు.యాంత్రీకరణ, విత్తనాలు, సాగులో సాంకేతికత, రైతుల నుంచి మొక్క జొన్న కొనుగోలు ఇలా అన్నీ వ్యవస్థీకృతంగా ఉన్నాయి. ఇప్పటి వరకూ మనం కొనుగోలు చేసిన పాప్ కార్న్ను పెద్ద ఎత్తున బ్రెజిల్ సహా ఇతర దేశాలకు వెళ్లింది. ఇక నుంచి మన దేశంలోనే ఈ సంపద ఉంటుంది. ఒక్క ఆసియానే కాదు గ్లోబల్ మార్కెట్కు కూడా మన పాప్ కార్న్ ఎగుమతి కావాలి. ఆంధ్రా పాప్ కార్న్, అరకు కాఫీ తాగేలా రైల్వే స్టేషన్లలోనూ కౌంటర్లు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటాం. అలాగే స్థానికంగా తయారయ్యే కొండవీటి కొయ్య బొమ్మలు కూడా స్వదేశీ ఉత్పత్తులు. ప్రపంచానికి ఈ ఉత్పత్తులు వెళ్లాలి. కేంద్రంలో రాష్ట్రంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వాలు వ్యవసాయాన్ని ఆర్థిక శక్తిగా, రైతుల్ని ఎంట్రప్రెన్యూర్లుగా చూస్తున్నాం. రైతులు ఉత్పత్తి చేసిన పంటలకు విలువ జోడించి ఎగుమతి చేయాలన్నదే మా లక్ష్యం. పసుపు, మొక్క జొన్న, మిరప సహా ఆక్వా తదితర పంటలు ప్రపంచానికి చేరాలి. అయితే ప్రాసెస్ చేసి విలువ జోడించి బ్రాండ్తో అంతర్జాతీయ మార్కెట్లకు తరలిద్దాం. అప్పుడే విలువ పెరిగి రైతులకు ప్రయోజనం కలుగుతుంది. రైతులంతా ఫుడ్ ప్రాసెసింగ్ వైపు ఆలోచన చేయాలని పిలుపు నిస్తున్నానని అన్నారు.

# కాస్త ఆలస్యమైనా నదుల అనుసంధానం పక్కా: ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్



ఏలూరు, ఆగస్టు 24: నూజివీడు నియోజకవర్గంలోని ముసునూరులో నాన్–జీఎంఓ పాప్‌కార్న్ హైబ్రిడ్ విత్తనాన్ని ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలుగులో ప్రసంగాన్ని ప్రారంభించారు. 'నేను తెలుగు అర్థం చేసుకోగలను, కానీ మాట్లాడలేను. రెండు నెలల క్రితం తమిళ పత్రికలో గౌర్మెట్ సంస్థ ఎండీ పట్టాభి సక్సెస్ స్టోరీని చదివాను. ఒకే ఒక ఉత్పత్తిని ప్రపంచంలోనే గుర్తింపు తీసుకురావడంపై ఆయనను అభినందిస్తున్నాను. జనవరి 14న దేశమంతా కలిసి పంటల పండుగను జరుపుకుంటాం. ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాల్లో సంక్రాంతిగా, తమిళనాడులో పొంగల్, పంజాబ్‌లో లోహిరి, అసోంలో బిహుగా జరుపుకుంటారు' అని చెప్పుకొచ్చారు.రైతులకు వివిధ పథకాలను అమలుచేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఉపరాష్ట్రపతి అభినందించారు. డ్రోన్లను రైతులకు అద్దెకు ఇచ్చే పథకానికి కేంద్రం రూ.1200 కోట్లను మహిళా సంఘాలకు కేటాయించిందన్నారు. పాప్ కార్న్ మొక్కజొన్నను అమెరికా నుంచి దిగుమతి చేసుకోవడం మానేసి, మనమే ఆ దేశానికి ఎగుమతి చేసే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఎనిమిది రాష్ట్రాల్లో 17,500 మంది రైతులు 40 వేల ఎకరాల్లో పాప్ కార్న్ మొక్కజొన్నను పండించడం మామూలు విషయం కాదన్నారు. ఈ ఏడాది దేవుని కృపతో అవసరమైన వర్షాలు కురుస్తాయని.. దాని గురించి ఆందోళన వద్దని చెప్పారు.మహానది నుంచి కావేరి నది వరకు నదుల అనుసంధానం కలగా మిగలదని.. కొంత ఆలస్యం కావచ్చుగానీ, వాస్తవ రూపం దాల్చుతుందని ఉపరాష్ట్రపతి స్పష్టం చేశారు. మన ఆహార అవసరాల కోసం ఇతర దేశాలపై ఆధారపడాల్సిన అవసరం లేదన్నారు. ఆహార అవసరాలను తీర్చడానికి రైతులకు అవసరమైన సహాయ సహకారాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్నాయని ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ పేర్కొన్నారు.

## గుర్రాల బీచ్ వద్ద యువకుల గల్లంతుపై పవన్ కల్యాణ్ ఆందోళన

అమరావతి, ఆగస్టు 24: కాకినాడలోని గుర్రాల బీచ్ వద్ద అలల ఉధృతి కారణంగా ఇద్దరు యువకుల గల్లంతుపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆందోళన వ్యక్తం చేశారు. యువకుల గల్లంతుపై సోషల్ మీడియా ఎక్స్ వేదికగా పవన్ స్పందించారు. ఈ ఘటనకు సంబంధించి జిల్లా ఎస్పీ నుంచి వివరాలు తెలుసుకున్నారు. గల్లంతైన యువకుల ఆచూకీ కోసం చేపడుతున్న గాలింపు చర్యలను మరింత ముమ్మరం చేయాలని ఆదేశించారు. గజ ఈతగాళ్లు, ప్రత్యేక రెస్క్యూ బృందాలు, మెరైన్ పోలీసు, కోస్టు గార్డుతో పాటు స్థానిక మత్స్యకార సమూహాల సహకారాన్ని కూడా తీసుకోవాలని సూచించారు. వారి కుటుంబాలకు అందుబాటులో ఉంటూ, ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని స్థానిక శాసనసభ్యులు పంతం నానాజీకి ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ దిశానిర్దేశం చేశారు.నిన్న(ఆదివారం) నలుగురు స్నేహితులు వీరబాబు, శ్రీగణేష్ సాయిరాం, యువ కిశోర్, ఆదిత్య వెంకట సందీప్‌కుమార్ కలిసి కాకినాడాలోని గుర్రాల బీచ్‌కు వెళ్లారు. ఎవరూ లేని ప్రదేశంలో నలుగురు కలిసి సముద్రంలో స్నానానికి వెళ్లగా అలల ఉధృతికి యువ కిశోర్, వీరబాబు గల్లంతయ్యారు. మరో ఇద్దరు ప్రాణాలతో బయటపడ్డారు. ప్రస్తుతం వీరు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.

# మంగళగిరి టీడీపీ కార్యాలయంలో ప్రజా దర్బార్..

## అర్జీలు స్వీకరించిన మంత్రి పొంగూరు



గుంటూరు, ఆగస్టు 24: గుంటూరు జిల్లాలోని మంగళగిరి టీడీపీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ కార్యక్రమంలో మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ ప్రజల నుంచి నేరుగా అర్జీలు స్వీకరించారు. రెవెన్యూ, పోలీస్, భూ సమస్యలకు సంబంధించిన ఫిర్యాదులే అధికంగా వచ్చాయని మంత్రి తెలిపారు. ముఖ్యంగా భూ సమస్యలు, రెవెన్యూ శాఖలో పెండింగ్‌లో ఉన్న అంశాలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా పార్టీ గ్రీవెన్స్ ద్వారా ప్రజల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్తున్నామని చెప్పారు. వచ్చిన ప్రతి అర్జీని నమోదు చేసి.. సమస్య పరిష్కారమయ్యే వరకూ ఫాలోఅప్ చేయడం తమ బాధ్యతగా భావిస్తున్నామని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా పొంగూరు నారాయణ మాట్లాడుతూ..' ప్రజా సమస్యల పరిష్కారంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక దృష్టి పెట్టారు. గ్రీవెన్స్‌లో వచ్చిన సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి, సంబంధిత రెవెన్యూ మంత్రితో మాట్లాడి పరిష్కరించాలని ఆదేశాలు ఇచ్చాం. టీడీపీ కార్యాలయం కేవలం పార్టీ కార్యక్రమాలకే పరిమితం కాకుండా ప్రజల సమస్యలు విని.. పరిష్కారం చూపించే వేదికగా పనిచేస్తోంది. ప్రజల సమస్యలను మంత్రులు.. ప్రజాప్రతినిధులు నేరుగా స్వీకరించి పరిష్కరించే విధంగా గ్రీవెన్స్ వ్యవస్థ కొనసాగుతోంది. మంత్రి నారా లోకేశ్ సైతం ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని, పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నారు. రాష్ట్రంలో ఏ మూలన సమస్య ఉన్నా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమం' అని మంత్రి తెలిపారు.

# నాలుగు ఏసీల ప్రారంభం--

## రోజాకుంటలో సేవా కార్యక్రమం--

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఆగస్టు 24-నంద్యాల పట్టణంలోని రోజాకుంట నాగులకట్ట వద్ద శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానానికి అనుబంధంగా ఉన్న శ్రీ లక్ష్మి వెంకటేశ్వర కల్యాణ మండపంలో గోళ్ళ రాజేష్ సహకారంతో ఏర్పాటు చేసిన నాలుగు నూతన ఏసీలను ప్రముఖ వ్యాపారవేత్త, సామాజికవేత్త గోళ్ళ రాజేష్ ప్రారంభించారు.ముందుగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, రాజేష్‌కు అర్చకులు ఆశీర్వచనాలు అందించారు. అనంతరం ఏసీలను ప్రారంభించారు. గతంలో కల్యాణ మండపం అభివృద్ధికి గోళ్ళ రాజేష్ రూ.2 లక్షల విరాళం అందించారు.ఈ సందర్భంగా కల్యాణ మండపం అధ్యక్షురాలు మేడం సుబ్బ గురుమూర్తి మాట్లాడుతూ, గోళ్ళ రాజేష్ అందిస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని పేర్కొన్నారు. దేవస్థానం, కల్యాణ మండపం అభివృద్ధికి భవిష్యత్తులోనూ తన సహాయ సహకారాలు అందిస్తానని రాజేష్ తెలిపారు.అనంతరం దేవస్థానం, కల్యాణ మండపం కమిటీ సభ్యులు గోళ్ళ రాజేష్‌ను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వెంకటలక్ష్మి, శైలజ, ఈసీఎం గుప్తా, రామచంద్రుడు, అమరేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఫరూక్‌ను కలిసిన ఎంపీ శబరి--

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఆగస్టు 24: నంద్యాల లోక్‌సభ సభ్యురాలు డాక్టర్ బైరెడ్డి శబరి సోమవారం నంద్యాలలోని మంత్రి ఎన్ఎండి ఫరూక్ క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా నంద్యాల నియోజకవర్గ అభివృద్ధి, మౌలిక వసతులు, ప్రజా సమస్యల పరిష్కారంపై చర్చించారు. జిల్లా సమగ్రాభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో పనిచేయాలని నిర్ణయించారు. నియోజకవర్గ ప్రగతికి సంపూర్ణ సహకారం అందిస్తామని మంత్రి ఫరూక్ తెలిపారు.






# సంపాదకీయం

మంగళవారం 25-08-2026

## భయపెడుతున్న విద్యా సంక్షోభం

భారత్‌లో మునుపెన్నడూ లేని విధంగా అత్యధిక సంఖ్యలో యువత డిగ్రీ పట్టాలతో కళాశాలల నుంచి బయటకు వస్తున్నారు. అయితే ఆ చేతికి అందుతున్న సర్టిఫికెట్‌లు మార్కెట్‌లో వారికి ఉద్యోగాలు లభించడం లేదని తేలింది. కేంద్ర ప్రభుత్వానికి వ్యూహాత్మక, టెక్నికల్ సలహాలను అందించే అత్యున్నత థింక్ ట్యాంక్ నీతి ఆయోగ్ విడుదల చేసిన తాజా నివేదిక దేశంలోని విద్యారంగంలో ఉన్న ఒక భయానక సత్యాన్ని, విద్యా సంక్షోభాన్ని కళ్లకు కట్టినట్టు చూపించింది. నీతి ఆయోగ్ ప్రచురించిన రీఇమేజింగ్ స్కిల్లింగ్ ఫర్ వికసిత్ భారత్ ఏ2047 అనే పత్రం భారత్‌లో విద్యావిధానానికి, ఉద్యోగ మార్కెట్ డిమాండ్లకు మధ్య ఉన్న అగాధాన్ని బయటపెట్టింది. ఆర్థిక సర్వే 2024-25 గణాంకాలను ఉటంకిస్తూ ఈ నివేదిక వెల్లడించిన అత్యంత ఆందోళనకరమైన విషయం ఏంటంటే, భారత్‌లో కేవలం 8.25 శాతం మంది గ్రాడ్యుయేట్లు మాత్రమే తాము అభ్యసించిన చదువులకు, అర్హతలకు తగిన ఉద్యోగాల్లో స్థిరపడుతున్నారు. అంటే మిగిలిన 91.75 శాతం మంది గ్రాడ్యుయేట్‌లు తాము చదివిన చదువుకు ఎటువంటి సంబంధం లేని పనుల్లో లేదా తక్కువ వేతనాల ఉద్యోగాల్లో కాలం వెళ్లదీస్తున్నారు. లేదా అసలు ఉద్యోగమే లేకుండా నిరుద్యోగులుగా మిగిలిపోతున్నారు. ఇది కేవలం నిరుద్యోగ సమస్య మాత్రమే కాదు, విద్యార్థుల చదువులకు, పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలనకు మధ్య ఏర్పడిన లోతైన అగాధం. ఈ సంక్షోభం ఎందుకు ఏర్పడింది, లక్షలాది మంది యువత జీవితాలు డిగ్రీలు ఉన్న ఎందుకు ఏర్పడింది? లక్షలాది మంది యువత జీవితాలు డిగ్రీలు ఉన్నా ఎందుకు నిరర్థకంగా మారుతున్నాయో నివేదిక చెప్పింది. ఈ నివేదికలోని అంశాలు సంచలనం సృష్టిస్తున్నాయి. యువత తమ అమూల్యమైన సమయాన్ని, తల్లిదండ్రుల కష్టార్జితాన్ని ఖర్చు చేసి డిగ్రీలు పొందుతున్నప్పటికీ, ఉద్యోగ మార్కెట్‌కు అవసరమైన కనీస నైపుణ్యాలు వారిలో ఉండం లేదనే వాస్తవాన్ని ఈ నివేదిక నిరూపించింది. ఇది కేవలం ఒక విధానపరమైన పత్రం కాదు. భారత్‌లోని విద్యావ్యవస్థ మూలాలను ప్రశ్నించే ఒక తీవ్రమైన హెచ్చరిక మన విద్యా సంస్కరణలు తక్షణమే దిద్దుబాటు చర్యలు చేపట్టకపోతే దేశ ఆర్థిక పురోగతి దెబ్బతినే ప్రమాదం ఉంది. భారత్‌లో ఉన్నత విద్య కోసం విపరీతంగా ఖర్చు చేసిన, సంవత్సరాల తరబడి శ్రమించి పట్టాలు పొందుతున్న యువత సంఖ్య నానాటికీ పెరుగుతోంది. కానీ, ఈ డిగ్రీల వల్ల వారికి మంచి కెరీర్ లభించడం లేదు. భారత్‌లో ఉన్నత, టెక్నికల్ విద్యావ్యవస్థలో విద్యార్థులకు బోధించే పాఠ్యాంశాలకు, శ్రామిక మార్కెట్ ఆశించే నైపుణ్యాలకు మధ్య ఉన్న పెద్ద లోపం స్పష్టంగా కనిపిస్తోందని నీతి ఆయోగ్ గుర్తించింది. అనేక విద్యాసంస్థల్లో ఇప్పటికే కాలం చెల్లిన సిలబస్ బోధిస్తున్నారు. పరిశ్రమల అవసరాలు వేగంగా మారుతున్నప్పటికీ, ఆ మార్పులకు అనుగుణంగా సిలబస్ మారడం లేదు. దీని వల్ల విద్యార్థులు సాధించే డిగ్రీలు, డిప్లొమాలు, సర్టిఫికెట్లు వారి నైపుణ్యాలను ప్రతిబింబించలేకపోతున్నాయి. వారికి ఉపాధి కల్పించలేకపోతున్నాయి. ప్రస్తుత విద్యావ్యవస్థ కేవలం మార్కులు, పరీక్షల ఫలితాల ఆధారంగానే విజయాన్ని అంచనా వేస్తోంది. నిజమైన ఉపాధి సామర్థ్యాన్ని పెంచడం లేదు. డిగ్రీ పూర్తి చేసిన ఒక యువకుడు లేదా యువతి సమాంలోకి అడుగుపెట్టినప్పుడు , తాము సాధించిన చదువు మార్కెట్ అవసరాలకు ఎంతమాత్రం సరిపోవడం లేదని గ్రహిస్తున్నారు. ఈ పరిస్థితి గ్రాడ్యుయేట్లో నిరాశను పెంచుతోంది. భారత్‌లో సాధారణ సంప్రదాయ డిగ్రీల వైపు విద్యార్థులు విపరీతంగా ఆసక్తి చూపడం ఈ సమస్యను మరింత తీవ్రతరం చేస్తోంది. దేశంలోని ఉన్నత విద్యావ్యవస్థలోని గణాంకాలను పరిశీలిస్తే ఈ విషయం స్పష్టమవుతోంది. దే?శంలో అండర్ గ్యాడ్యుయేట్ కోర్సుల్లో చేసిన మొత్తం విద్యార్థుల సంఖ్య 3.4 కోట్లు. ఇందులో కేవలం బ్యాచిలర్ ఆఫ్ ఆర్ట్స్ కోర్సుల్లోనే ఏకంగా 1.13 కోట్ల మంది చేరారు. ఇక బీఏ, బీఎస్సీ, బీకాం కోర్సులను కలిపి చూస్తే 2 కోట్లకు దాటిపోతుందీ సంఖ్య. భారత్‌లో ఉన్నత విద్యా వ్యవస్థ ప్రస్తుతం ఒక భారీ ఫ్యాక్టరీలా మారింది. ఇది ఏటా లక్షలాది మంది గ్రాడ్యుయేట్లను ఉత్పత్తి చేస్తోంది. కానీ వారిలో ఎంతమంది ఉద్యోగానికి సిద్ధంగా ఉన్నారనే ప్రశ్న వచ్చినప్పుడు సమాధానం దొరకడం లేదు. దీనికి జనరిక్ డిగ్రీ వ్యవస్థే కారణం. ఈ సంప్రదాయ కోర్సులు విద్యార్థుల్లో జ్ఞాపకశక్తిని పరీక్షిస్తాయే తప్ప వారిలో విశ్లేషణాత్మక ఆలోచనను, సమస్యల పరిష్కార సామర్థ్యాన్ని పెంచవు. ఈ కారణంగానే చాలా కంపెనీలు డిగ్రీలు ఉన్నప్పటికీ కొత్త గ్రాడ్యుయేట్‌లకు మళ్లీ మొదటి నుంచి శిక్షణ ఇవ్వాల్సి వస్తోంది. కనీసం ఈమెయిల్ రాయడం, ఎక్సెల్ షీట్ల తయారీ, టైపింగ్, లాంటి ప్రాథమిక నైపుణ్యాలు కూడా సంప్రదాయ బీఏ, బీఎస్సీ, కోర్సుల్లో నేర్పించడం లేదు. ఇది యువకులకు శాపంగా మారుతోంది. కార్పొరేట్ రంగానికి, ఆధునిక పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలు సంప్రదాయ చదువుల ద్వారా లభించపోవడంతో , దేశంలోని కోట్లాది మంది యువతకు ప్రభుత్వం ఉద్యోగాలే ఏకైక ఆశ్రయంగా మారుతున్నాయి. ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలు సాధించాలంటే కావాల్సిన నైపుణ్యాలు లేకపోవడం, ఉద్యోగ భద్రత కోసం ప్రభుత్వ కొలువుల వైపు పరుగులు పెడుతున్నారు. నీటి ఆయోగ్ తన నివేదికలో కేవలం సిలబస్‌లోని లోపాలను మాత్రమే కాకుండా కళాశాలల నిర్వహణలోని అనేక ఇతర లోపాలను కూడా ఎండగట్టింది. ముఖ్యంగా ఉన్నత విద్యాసంస్థల్లో కరికులం దాటి విద్యార్థులకు లభించాల్సిన కనీస ఉపాధి మద్దతు కొరవడిందని పేర్కొంది.విద్యాసంస్థల్లోని విద్యార్థులు కనీసం ప్రొఫెషనల్ రెజ్యూమ్ ఎలా రాయాలి, మాక్ ఇంటర్వ్యూలు ఎలా నిర్వహించాలి,

## లండన్‌లోని 'ఇండియా డే ' వేడుకల్లో టాక్ తెలంగాణం.. స్టాల్ ప్రారంభించిన టాక్ అధ్యక్షుడు రత్నాకర్ కడుదుల

లండన్ : లండన్‌లోని భారత హై కమిషన్, భారతదేశానికి చెందిన వివిధ రాష్ట్రాల ప్రవాస సంఘాలతో సంయుక్తంగా భారత 80వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా జరిపిన 'ఇండియా డే వేడుకల్లో' తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ యునైటెడ్ కింగ్డమ్ (టాక్) (ఎంజఐ), తెలంగాణా రాష్ట్రానికి ప్రాతినిత్యం వహించింది. భారత హై కమిషనర్ పెరియాసామి కుమారన్ ముందుగా జెండా ఆవిష్కరించి, జాతీయ గీతాలాపనతో కార్యక్రమం ప్రారంభమయ్యింది. ముందుగా తెలంగాణ ప్రత్యేకతతో టాక్ సంస్థ ఏర్పాటు చేసిన స్టాల్‌ను టాక్ అధ్యక్షుడు రత్నాకర్ కడుదుల ప్రారంభించడం జరిగింది. యూకే నలుమూలల నుండి వేలాదిమంది మంది ప్రవాస భారతీయులు ఈ వేడుకలకు హాజరయ్యారు.తెలంగాణ రాష్ట్ర ప్రాతినిధ్యం ఉట్టి పడేలా తెలంగాణ రాష్ట్ర ప్రత్యేకతను, చరిత్రను, భాషా, సంస్కృతి, పర్యాటక ప్రత్యేకత, అభివృద్ధి ఇలా వీటన్నింటి సమాచారాన్ని స్టాల్ లో ప్రదర్శించి, హాజరైన వారందరికీ తెలంగాణ ప్రత్యేకత గురించి వివరించారు.స్టాల్ లో ఏర్పాటు చేసిన జాతీయ నాయకుల, తెలంగాణా ప్రముఖుల చిత్రపటాలకు నివాళులర్పించారు. తెలంగాణ రాష్ట్ర ప్రాముఖ్యత, విశిష్టత గురించి వివిధ రాష్ట్రాలకు చెందిన ప్రవాస భారతీయులకు, ఇతర అతిథులకు తెలియజేయాలనే భావనతో, టాక్ సంస్థ ఆద్వర్యంలో తెలంగాణ ప్రముఖులు, సాధించిన విజాయాలతో కూడిన ప్రత్యేక "తెలంగాణా స్టాల్ " ని ఏర్పాటు చేయడం జరిగిందని సంస్థ ప్రధాన కార్యదర్శి సుప్రజ పులుసు తెలిపారు.ఈ సంవత్సరం తెలంగాణ రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహిస్తూ కేవలం టాక్ సంస్థ మాత్రమే ఈ వేడుకల్లో పాల్గొనడం ఎంతో గర్వంగా ఉందని, వ్యక్తిగతంగా ఎంతో బిజీగా ఉన్నప్పటికీ వాటన్నింటినీ పక్కన బెట్టి బాధ్యత గల సంస్థగా, తెలంగాణ బిడ్డలుగా ఇందులో భాగ్యములై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసి, తెలంగాణ ప్రత్యేక స్టాల్ నిర్వాహణకు కృషి చేసి సహకరించిన కార్యవర్గ సభ్యులకు టాక్ ఈవెంట్స్ ఇంచార్జి మల్లా రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. స్టాల్ ను సందర్శించిన ప్రముఖులకు, ఇతర స్థానిక సంస్థల ప్రతినిధులకు టాక్ ఉపాధ్యక్షుడు సురేష్ బుడగం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.తెలంగాణా సంస్కృతి ? సాంప్రదాయాలు, తెలంగాణ విజయాలు, పర్యాటక ప్రత్యేకత, చాలా గొప్పగా ఉందని, నూతన రాష్ట్ర సంస్కృతిని, గొప్పతన్నాని, ప్రపంచానికి చూపెట్టాలనే ప్రయత్నం చాలా స్ఫూర్తి దాయకంగా ఉందని హాజరైన ప్రవాస భారతీయులు ప్రశంసించారు. ప్రవాస తెలంగాణా బిడ్డలు స్టాల్ ని సందర్శించి తెలంగాణకు ప్రత్యేక స్టాల్ ని చూడడం చాలాగర్వంగా ఉందని, తెలంగాణా ప్రాముఖ్యతను ప్రదర్శిస్తున్న తీరుని అభినందించారు. ఫోటోలతో, సెల్ఫీలతో టాక్ సంస్థ స్టాల్ సందడిగా మారింది. 'తెలంగాణా స్టాల్'ని సందర్శించిన అతిథులందరికి మన 'హైదరాబాద్ బిర్యానీ' రుచి చూపించడం జరిగిందని టాక్ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ జెల్ల తెలిపారు.ఈ కార్యక్రమంలో టాక్ అధ్యక్షుడు రత్నాకర్ కడుదుల, కార్యవర్గ సభ్యులు సురేష్ బుడగం,రాకేష్ పటేల్, సుప్రజ పులుసు, శ్రీకాంత్ జెల్ల, పవిత్ర , నవీన్ రెడ్డి, సత్యపాల్ రెడ్డి,మల్లా రెడ్డి,వెంకట్ రెడ్డి, స్వాతి,సత్యం కంది,హరి గౌడ్, క్రాంతి రేతినేని, రవి పులుసు,శ్రీ లక్ష్మి, సందీప్, సాయి కిరణ్ కనుగుల, అబ్దుల్ ఖుద్దూస్, అద్విత్ కంది, పావని, తదితరులు పాల్గొన్న వారిలో ఉన్నారు.




## కావేరీ వివాదంపై సుప్రీంకోర్టులో విచారణ..

### తమిళనాడుకు కీలక సూచన..

కర్ణాటక-తమిళనాడు రాష్ట్రాల మధ్య కొనసాగుతున్న కావేరీ జల వివాదంపై సుప్రీంకోర్టు సోమవారం కీలక సూచనలు చేసింది. కర్ణాటక నుంచి తమకు రావాల్సిన కావేరీ నీటి వాటా సక్రమంగా అందడం లేదంటూ తమిళనాడు ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. ఈ సమస్యపై ముందుగా కావేరీ జల నిర్వహణ ప్రాధికార సంస్థ (అచిఓం)ను ఆశ్రయించాలని తమిళనాడుకు సుప్రీంకోర్టు సూచించిందిజస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతాతో కూడిన ధర్మాసనం తమిళనాడు దాఖలు చేసిన పిటిషన్‌ను విచారించింది. కర్ణాటక నుంచి తమకు దామాషా ప్రకారం రావాల్సిన నీరు విడుదల కావడం లేదని తమిళనాడు తరఫు న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన సుప్రీంకోర్టు.. నీటి పంపిణీ, విడుదలకు సంబంధించిన సమస్యలను పరిష్కరించేందుకు ఏర్పాటు చేసిన కావేరీ జల నిర్వహణ ప్రాధికార సంస్థను ముందుగా ఆశ్రయించాలని తమిళనాడుకు సూచించింది వర్షాభావం కారణంగా నీటి నిల్వలు తగ్గాయని కర్ణాటక చెబుతోంది. అయినా తమకు రావాల్సిన న్యాయమైన వాటా నీటిని విడుదల చేయాలని తమిళనాడు పట్టుపడుతోంది ఈ విషయమై సుప్రీంకోర్టును ఆశ్రయించింది. అయితే సీడబ్ల్యూఎమ్‌ఏ ద్వారానే ఈ వివాదాన్ని పరిష్కరించుకోవాలని సుప్రీంకోర్టు సూచించింది. సాంకేతిక లెక్కింపులు, నీటి నిల్వల ఆధారంగా సీడబ్ల్యూఎమ్‌ఏ తుది నిర్ణయం తీసుకోవాలని సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించింది.



## బిహార్ మధేపురాలోని సింఘేశ్వర ఆలయం వద్ద తోపులాట.. భక్తులకు గాయాలు..

బిహార్: మధేపురాలోని సింఘేశ్వర ఆలయం వద్ద ఉదయం తొక్కిసలాట లాంటి పరిస్థితి తలెత్తింది. శ్రావణ సోమవారం కావడంతో సింఘేశ్వర ఆలయానికి భక్తులు పోటెత్తారు. ఉదయం నుంచే పెద్దఎత్తున తరలిరావడంతో ఆలయ పరిసరాలు కిటకిటలాడాయి. అయితే, భద్రతా చర్యల్లో భాగంగా పోలీసులు ఏర్పాటు చేసిన ఓ బారికేడ్ అకస్మాత్తుగా కూలిపోయింది. దీంతో భక్తులు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు.వెంటనే తొక్కిసలాట వంటి పరిస్థితి నెలకొంది. ఒకరినొకరు తోసుకోవడంతో సుమారు ఆరుగురు భక్తులు గాయపడ్డారు. అనంతరం వారిని చికిత్స నిమిత్తం మధేపురాలోని జననాయక్ కర్పూరి ఠాకూర్ వైద్య కళాశాల ఆస్పత్రికి తరలించారు. అయితే, ప్రమాదం గురించి తెలిసిన వెంటనే జిల్లా ఎస్పీ, మేజిస్ట్రేట్ అభిషేక్ రంజన్ సహా ఉన్నతాధికారులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. మరోవైపు, అదనపు బలగాలను కూడా మోహరించారు. పరిస్థితిని వెంటనే అదుపులోకి తీసుకువచ్చారు. అధికారులు నిర్దేశించిన మార్గదర్శకాలను భక్తులు పాటించాలని, ప్రశాంతంగా ఉండాలని ఆలయ ట్రస్ట్ కమిటీ కోరింది.కాగా, గత సోమవారం లఖిసరాయ్ జిల్లాలోని అశోక్ ధామ్ ఆలయం వద్ద తొక్కిసలాట జరిగిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో ఏడుగురు భక్తులు ప్రాణాలు కోల్పోయారు. భారీ జనసందోహానికి తోడు విద్యుత్ స్తంభం కూలిపోయిందనే వదంతి కారణంగా తొక్కిసలాట జరిగినట్లు అధికారులు తెలిపారు.



## ఇస్రోను మోదీ సర్కార్ బలహీనపరుస్తోంది.. జైరామ్ రమేష్ సంచలన ఆరోపణలు..

భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రో భవితవ్యంపై రాజకీయ దుమారం మొదలైంది. ఇస్రోను మోదీ సర్కారు బలహీనపరుస్తోందని కాంగ్రెస్ సీనియర్ నేత, రాజ్యసభ సభ్యుడు జైరామ్ రమేష్ ఆరోపించారు. ఆరు దశాబ్దాలుగా ఇస్రో నిర్మించుకున్న సామర్థ్యాలను ప్రైవేట్ సంస్థలకు బదిలీ చేసే ప్రయత్నం జరుగుతోందని ఆయన విమర్శించారుఇస్రో భవిష్యత్ పాత్రకు సంబంధించి ఇటీవల వెలువడిన వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయని జైరామ్ రమేష్ పేర్కొన్నారు. రాకెట్ల తయారీ, ప్రయోగ వాహనాల ఉత్పత్తిలో ఇస్రో పాత్రను గణనీయంగా తగ్గించి, ప్రైవేట్ సంస్థలకు ఎక్కువ బాధ్యతలు అప్పగించే దిశగా ప్రభుత్వం వెళ్తోందని ఆయన ఆరోపించారు. శాస్త్రవేత్తలు, సాంకేతిక నిపుణుల కృషితో ఇస్రో ఆరు దశాబ్దాలుగా అభివృద్ధి చేసుకున్న సామర్థ్యాలను, మౌలిక వసతులను ప్రైవేట్ రంగానికి అప్పగించడం సరికాదని ఆయన అభిప్రాయపడ్డారు జాతీయ అంతరిక్ష దినోత్సవం సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ ప్రైవేట్ అంతరిక్ష సంస్థల ప్రతినిధులతో సమావేశమయ్యారు. ప్రపంచ స్థాయి ప్రతిభను భారత్‌కు ఆకర్షించేలా బలమైన అంతరిక్ష పర్యావరణ వ్యవస్థను నిర్మించాలని పిలుపునిచ్చారు అంతరిక్ష రంగంలో ప్రైవేట్ సంస్థల భాగస్వామ్యాన్ని పెంచడానికి కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తున్నట్టు వార్తలు వస్తున్నాయి. ఇస్రో క్రమంగా ప్రయోగ వాహనాల తయారీ, సాధారణ ఉపగ్రహాల తయారీ నుంచి దూరమవుతున్నట్టు విశ్లేషణలు వినిపిస్తున్నాయి.

## సారంపల్లి మల్లారెడ్డి మరణంపట్ల బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ సంతాపం



అఖిలభారత రైతు సంఘం నేత, కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకులు సారంపల్లి మల్లారెడ్డి మరణంపట్ల బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌సంతాపం ప్రకటించారు. సారంపల్లి.. రైతాంగ సమస్యలపై, వ్యవసాయ రంగం అభివృద్ధి కోసం, తన జీవితకాలం పోరాటం చేసిన నిబద్ధత కలిగిన రైతు ఉద్యమ నాయకుడని కేసీఆర్ కొనియాడారు.సారంపల్లి మరణం భారత రైతాంగ ఉద్యమానికి తీరని లోటని కేసీఆర్ అన్నారు. మల్లారెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని ఆయన ప్రార్థించారు. వారి కుటుంబసభ్యులకు కేసీఆర్ తన ప్రగాఢ సానుభూతి తెలిపారు

## సౌకర్యాల లేమితో నిరుపయోగంగా ప్రజా మరుగుదొడ్లు



బూర్గంపహాడ్, ఆగస్టు 24 : బూర్గంపహాడ్‌లోని ప్రభుత్వ ఆస్పత్రి ఆవరణలో ప్రజల అవసరాల కోసం నిర్మించిన ప్రజా మరుగుదొడ్లు నిరుపయోగంగా మారాయని సీపీఐ మండల కార్యదర్శి సబ్కా నాగేశ్వరరావు, పేరాల శ్రీనివాసరావు, వీబీ.చారి, సింగనబోయిన వెంకటేశ్వర్లు ఆరోపించారు. ప్రభుత్వ ఆస్పత్రి ఆవరణలో ఐటీసీ సహకారంతో లక్షల రూపాయలతో నిర్మించిన ప్రజా మరుగుదొడ్లను సోమవారం వారు పరిశీలించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. నిత్యం వందలాది మంది ప్రయాణీకులు తాసీల్దార్, ఎంపీడీవో కార్యాలయాలతో పాటు పోలీస్ స్టేషన్, ప్రభుత్వ ఆస్పత్రికి వచ్చి పోతుంటారని, అత్యవసర సమయంలో మూత్ర విసర్జన చేయాలంటే మరుగుదొడ్లు ఏర్పాటు చేసినా సౌకర్యాలు లేకపోవడంతో నానా అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా మరుగుదొడ్లను వాడకంలోకి తెచ్చి నీటి సదుపాయం, ఇతర సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు.

## మిస్ యూనివర్స్ ఇండియా 2026: విజేతగా 19 ఏళ్ల కేరళ కుట్టి

కేరళకు చెందిన 19 ఏళ్ల లా విద్యార్థిని, మోడల్ కాజియా లిజ్ మెజో 'మిస్ యూనివర్స్ ఇండియా 2026' కిరీటాన్ని సొంతం చేసుకున్నారు. జైపూర్‌లో జరిగిన గ్రాండ్ ఫినాలేలో 52 మంది ఫైనలిస్టులను వెనక్కి నెట్టి ఆమె విజేతగా నిలిచారు. దీంతో నవంబర్‌లో పోర్టో రికోలో జరగనున్న 75వ మిస్ యూనివర్స్ పోటీల్లో భారత్ తరఫున ఆమె బరిలోకి దిగనున్నారు.కాజియా స్వస్థలం కేరళ అయినప్పటికీ ఆమె బాల్యం ఎక్కువగా యూఏఈలోని అబుదాబిలో గడిచింది. ఎమిరేట్స్ నేషనల్ స్కూల్, సెయింట్ జోసెఫ్ స్కూల్, అబుదాబి ఇండియన్ స్కూల్‌లో ఆమె విద్యాభ్యాసం సాగింది. పేజెంట్రీతో పాటు కాజియాకు కళలపై కూడా ఆసక్తి ఉంది. 12 ఏళ్ల పాటు శాస్త్రీయ నృత్యంలో శిక్షణ పొందారు. గాయని, సంగీత కళాకారిణిగా కూడా తన ప్రతిభను చాటుకున్నారు. డ్రమ్స్, వయోలిన్ వాయించగలరు. పబ్లిక్ స్పీకింగ్, నటనలోనూ అనుభవం ఉంది. మలయాళ చిత్రం 'షైలాక్' ద్వారా నటిగా కూడా అరంగేట్రం చేశారు.కేరళకు చెందిన కాజియా ప్రస్తుతం లా చదువుతూనే మోడలింగ్‌లో రాణిస్తున్నారు. చిన్న వయసులోనే అందాల పోటీల్లో తన సత్తా చాటుతున్నారు. 17 ఏళ్ల వయసులో మిస్ టీన్ దివా 2024 టైటిల్‌ను గెలుచుకున్నారు. అనంతరం 2025 మిస్ టీన్ ఇంటర్నేషనల్ పోటీల్లో భారత్‌కు ప్రాతినిధ్యం వహించి ఫస్ట్ రన్నరప్‌గా నిలిచారు. ఈ ఏడాది జరిగిన మిస్ యూనివర్స్ కేరళ 2026 పోటీల్లో విజేతగా నిలిచి.. ఆ టైటిల్‌ను గెలిచిన అత్యంత పిన్న వయస్కురాలిగా రికార్డు సృష్టించారు. ఇప్పుడు ఏకంగా మిస్ యూనివర్స్ ఇండియా కిరీటాన్ని దక్కించుకోవడం విశేషం.మిస్ యూనివర్స్ ఇండియా 2026 గ్రాండ్ ఫినాలేలో 52 మంది ఫైనలిస్టులు పోటీ పడగా.. కజియా లిజ్ మేజో విజేతగా నిలిచారు. తమిళనాడుకు చెందిన వైష్ణవి గణేష్ ఫస్ట్ రన్నరప్‌గా నిలవగా, గుజరాత్‌కు చెందిన అనుశ్రీ సాతవ్లేకర్ సెకండ్ రన్నరప్‌గా ఎంపికయ్యారు. అంతేకాకుండా అనుశ్రీకి మిస్ ఇంటర్నేషనల్ ఇండియా 2026 టైటిల్ కూడా దక్కింది. ఈ ఫినాలేకు మాజీ మిస్ యూనివర్స్ సుస్మితా సేన్‌తో పాటు మాజీ మిస్ యూనివర్స్ ఇండియా విజేతలు ఊర్వశి రౌతేలా, సెలీనా జైట్లీ తదితరులు జడ్జీలుగా వ్యవహరించారు.



# ఏపీలో ఫ్రెండ్లీ పోటీ తప్పదా

విజయవాడ, ఆగస్టు 24, రాష్ట్ర స్థాయిలో తెలుగుదేశం, జనసేన, బీజేపీలు కలిసి ఉమ్మడిగా అధికారంలో ఉన్నప్పటికీ, క్షేత్రస్థాయికి వచ్చేసరికి స్థానిక సంస్థల ఎన్నికల సమీకరణాలు పూర్తిగా భిన్నమైన పరిస్థితులు కనిపిస్తున్నాయి. అసెంబ్లీ , పార్లమెంట్ ఎన్నికల్లో సీట్ల సర్దుబాటు సాధ్యమైనప్పటికీ, గ్రామ పంచాయతీ, వార్డు, ఎంపీటీసీ స్థాయిల్లో ప్రతి గ్రామంలోనూ తరతరాలుగా?రాష్ట్ర స్థాయిలో తెలుగుదేశం, జనసేన, బీజేపీలు కలిసి ఉమ్మడిగా అధికారంలో ఉన్నప్పటికీ, క్షేత్రస్థాయికి వచ్చేసరికి స్థానిక సంస్థల ఎన్నికల సమీకరణాలు పూర్తిగా భిన్నమైన పరిస్థితులు కనిపిస్తున్నాయి. అసెంబ్లీ , పార్లమెంట్ ఎన్నికల్లో సీట్ల సర్దుబాటు సాధ్యమైనప్పటికీ, గ్రామ పంచాయతీ, వార్డు, ఎంపీటీసీ స్థాయిల్లో ప్రతి గ్రామంలోనూ తరతరాలుగా ఉన్న స్థానిక వర్గ పోరాటాలు, వ్యక్తిగత పట్టు ఈ ప్రక్రియను సంక్లిష్టం చేస్తున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి నాయకుడూ తన సొంత ఉనికిని కాపాడుకోవాలని భావించడం వల్ల పార్టీ అధిష్ఠానాల నిర్ణయాలకు లోబడి సీట్లను త్యాగం చేయడం క్షేత్రస్థాయి కేడర్‌కు కష్టతరంగా మారుతోంది.గ్రామ రాజకీయాల్లో దశాబ్దాలుగా ఉన్న స్థానిక ఆధిపత్య పోరాటాలు కూటమి ఐక్యతకు ప్రధాన పరీక్షగా మారాయి. ఒకే పంచాయతీ లేదా వార్డులో టీడీపీ, జనసేన పార్టీల నుంచి బలమైన నాయకులు ఉండటం వల్ల, ఏ ఒక్కరికి టికెట్ ఇచ్చినా రెండో వర్గంలో తీవ్ర అసంతృప్తి చెలరేగే అవకాశం ఉంది. గ్రామాల్లో తమ ఉనికి కోల్పోతే భవిష్యత్ రాజకీయ భవితవ్యం ప్రమాదంలో పడుతుందని కింది స్థాయి నాయకులు ఆందోళన చెందుతున్నారు. అధిష్ఠానం ఒత్తిడి తెచ్చినా స్థానికంగా సర్దుబాటు కావడం అసాధ్యమని భావించే ప్రాంతాల్లో స్వతంత్రులుగానైనా బరిలోకి దిగాలనే ధోరణి స్పష్టంగా కనిపిస్తోంది.అధికారికంగా ఒకే అభ్యర్థిని బలవంతంగా రుద్దడం కంటే స్నేహపూర్వక పోటీలు ఖాయంగా కనిపిస్తోంది. పంచాయతీ ఎన్నికలు పార్టీ చిహ్నాల ప్రాతిపదికన జరగకపోవడం కూడా క్షేత్రస్థాయి నాయకులకు తమ వ్యక్తిగత బలాన్ని నిరూపించుకునే అవకాశాన్ని కల్పిస్తుంది. రెండు కూటమి పార్టీల నేతలు బరిలో ఉన్నప్పటికీ, ప్రచారంలో హద్దులు దాటకుండా విపక్ష వైఎస్సార్‌సీపీకి మైలేజ్ రాకుండా చూసుకోవాల్సిన అవసరం కనిపిస్తోంది.కూటమి అధిష్ఠానానికి స్థానిక సమన్వయం అతిపెద్ద పరీక్షగా నిలవనుంది. సమన్వయ కమిటీల ద్వారా సర్దుబాటు ప్రక్రియను ముందస్తుగానే పూర్తి చేయడం, నామినేటెడ్ లేదా ఇతర స్థానిక పదవుల హామీలతో అసంతృప్త నేతలను బుజ్జగించడంపై నాయకత్వం దృష్టి సారించింది. కింది స్థాయిలో ఘర్షణ వాతావరణం ఏర్పడితే అది ప్రభుత్వంపై ఉన్న సానుకూలతను ప్రభావితం చేస్తుందనే భావనతో, ప్రతి నియోజకవర్గంలో మంత్రులు, ఎమ్మెల్యేలు నేరుగా రంగంలోకి దిగి సర్దుబాటు చేసే ప్రయత్నాలు గట్టిగా చేయాల్సి ఉంది.

# ఏపీలో ఏకంగా 10 వేల పోస్టులు

విజయవాడ, ఆగస్టు 24, ఏపీ ప్రభుత్వం నిరుద్యోగులకు గుడ్ న్యూస్ చెప్పింది. 2026 జాబ్ క్యాలెండర్ కింద రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న 10,060 ఉద్యోగాల భర్తీ ప్రక్రియకు రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ పోస్టులను ఒకేసారి కాకుండా అభ్యర్థుల సౌలభ్యం, పరీక్షల నిర్వహణకు అనుగుణంగా నాలుగు విడతల్లో భర్తీ చేయాలని నిర్ణయించారు. ఏపీ ప్రభుత్వం నిరుద్యోగులకు గుడ్ న్యూస్ చెప్పింది. 2026 జాబ్ క్యాలెండర్ కింద రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న 10,060 ఉద్యోగాల భర్తీ ప్రక్రియకు రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ పోస్టులను ఒకేసారి కాకుండా అభ్యర్థుల సౌలభ్యం, పరీక్షల నిర్వహణకు అనుగుణంగా నాలుగు విడతల్లో భర్తీ చేయాలని నిర్ణయించారు. అందులో భాగంగా తొలి విడతలో 1523 పోస్టుల భర్తీకి సంబంధించి ఇప్పటికే నోటిఫికేషన్ జారీ అయ్యింది. అయితే ఇది నిరుద్యోగులకు ఒక సువర్ణ అవకాశం. ఇప్పటికే మరో డీఎస్సీకి ప్రభుత్వం కసరత్తు మొదలు పెట్టింది. ప్రభుత్వ శాఖల్లో 10 వేల పోస్టులకు నోటిఫికేషన్ ఇవ్వాలని నిర్ణయించడం మాత్రం శుభపరిణామం.పదివేల ఉద్యోగాల భర్తీకి సంబంధించిన ప్రక్రియలో భాగంగా.. రెండో దశ ఉద్యోగాల భర్తీ ప్రక్రియ సెప్టెంబర్ 15 నుంచి ప్రారంభం కానుంది. మొత్తం 3231 పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేయనున్నారు. వీటిలో అత్యంత కీలకమైన గ్రూపు 1 కేటగిరీలో 149 పోస్టులు ఉన్నాయి. మరోవైపు పోలీస్ విభాగంలో భారీ ఉద్యోగాల భర్తీ జరగనుంది. ఇందులో 542 పోలీస్ కానిస్టేబుల్ పోస్టులతో పాటు 152 సివిల్ ఎస్ఐ పోస్టులు ఉన్నాయి. ఇక మూడో దశ నోటిఫికేషన్‌ను అక్టోబర్ 15న విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఏకంగా 2311 ఉద్యోగాలను భర్తీ చేయనుండగా.. ఇందులో గ్రూప్ 2 కేటగిరి కింద 673 పోస్టులు ఉన్నాయి. ఇందులో అత్యంత కీలకమైన డిప్యూటీ తహసిల్దార్ పోస్టులు 200 వరకు ఉన్నాయి. వీటితో పాటు వివిధ ఇంజనీరింగ్ సర్వీసులు, ఇతర సాంకేతిక, పరిపాలన విభాగాల్లో 1638 పోస్టులను కూడా మూడో దశలో నోటిఫై చేయనున్నారు.మరోవైపు అక్టోబరు 15న నాలుగో దశ కింద 2995 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ కానుంది. ఈసారి విద్యాశాఖలో ఎక్కువ పోస్టులు భర్తీ చేయనున్నారు. ఒక్క స్కూల్ ఎడ్యుకేషన్ విభాగంలోనే ఏకంగా 2,991 పోస్టులను భర్తీ చేయనున్నారు. ఇలా ఏకకాలంలో గ్రూప్స్, పోలీస్, ఇంజనీరింగ్, ఉపాధ్యాయ కొలువుల భర్తీకి స్పష్టమైన షెడ్యూల్ తో ప్రభుత్వం అనుమతులు మంజూరు చేయడంతో.. రాష్ట్ర వ్యాప్తంగా పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న అభ్యర్థుల్లో ఆనందం నెలకొంది. మరోవైపు డీఎస్సీ 2026 కు కూడా ప్రభుత్వం సన్నాహాలు మొదలు పెట్టింది. అక్టోబర్లో డీఎస్సీ ప్రకటనకు ప్రభుత్వం సిద్ధపడుతోంది. అయితే వరుసగా ఉద్యోగాల భర్తీతో నిరుద్యోగ యువతలో కూటమి ప్రభుత్వం పట్ల సంతృప్తి నెలకొంది.

# సథిక్ ఖాన్ ను కాకినాడకు తెచ్చిన పోలీసులు

కాకినాడ,కాకినాడ ఏఈ నూకరాజు కుటుంబం ఆత్మహత్య కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. నిందితుడు సాధిక్ ఖాన్ను ఢిల్లీలో అదుపులోకి తీసుకున్న కాకినాడ జిల్లా పోలీసులు, ఢిల్లీ నుంచి రైలులో సాధిక్ ఖాన్ను కాకినాడకు తరలించారు. రైలు సామర్లకోటలో కాకుండా జి.మేడపాడు వద్ద ఆగడంతో అక్కడే సాధిక్ను దింపారు. జి.మేడపాడు నుంచి వాహనంలో కాకినాడ రూరల్ సర్పవరం పోలీస్ స్టేషన్కు తరలించారు. సాధిక్ ఖాన్ను తీసుకొచ్చే క్రమంలో పోలీసులు అత్యంత గోప్యత పాటించినట్లు సమాచారం. ప్రస్తుతం సాధిక్ ఖాన్ను అడిషనల్ ఎస్పీ కిషోర్ ఆధ్వర్యంలో విచారణ కొనసాగుతోంది. విచారణలో ఆరుగురు సీఐలు పాల్గొంటున్నట్లు సమాచారం. కేసుకు సంబంధించి సాధిక్ ఖాన్ను విచారిస్తున్నారు.

# టూ, త్రీ సిటీస్ లో హోమ్ స్టేలు

విజయవాడ, ఆగస్టు 24, ఏపీ ప్రభుత్వం వినూత్న ఆలోచన చేస్తోంది. పట్టణాల్లో హోమ్ స్టేలను తీసుకువచ్చే ఆలోచనలో ఉంది. మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఈ హోం స్టేలను నిర్వహించేందుకు ప్లాన్ చేస్తోంది. ఈ మేరకు ఆసక్తి ఉన్నవారి నుంచి దరఖాస్తులను స్వీకరించేందుకు నిర్ణయించింది. ఉత్తర్వులు కూడా జారీ చేసింది. పట్టణాల్లో హోం స్టేలను గుర్తించే పనిలో ఉన్నారు అధికారులు. ఎవరికైనా ఆసక్తి ఉంటే దరఖాస్తు చేసుకోవాలని సూచిస్తున్నారు. సాధారణంగా పట్టణాలకు పనులపై వచ్చేవారు ఉంటారు. నగరాలకు సంబంధించి సందర్శనకు, ఆలయాలకు, పర్యటనల కోసం వస్తుంటారు. అటువంటి వారికి తక్కువ ఖర్చుతో వసతితో పాటు భోజనం అందించేలా ఈ హోమ్ స్టేలను అందుబాటులోకి తెచ్చేందుకు సిద్ధపడుతోంది ఏపీ ప్రభుత్వం. మహిళా సంఘాల ఆధ్వర్యంలో నడిచేలా ఏర్పాట్లు చేస్తోంది.విశాఖ నగరాన్ని తీసుకుందాం. ఇక్కడకు చాలామంది పర్యాటకులు వస్తుంటారు. వారికి సరైన వసతి ఎక్కడ దొరుకుతుందో తెలియదు. అందుకే అధిక ధర వెచ్చించి హోటల్ గదుల్లో దిగుతుంటారు. అటువంటి వారికి ఇబ్బంది లేకుండా ఈ హోం స్టేలను అందుబాటులోకి తెస్తే బాగుంటుంది అనేది రాష్ట్ర ప్రభుత్వ అభిప్రాయం. మరోవైపు సంక్రాంతి సంబరాల సమయంలోనూ వేలాది మంది ఇతర ప్రాంతాల నుంచి గోదావరి జిల్లాలకు వస్తుంటారు. అక్కడే ఉండి సంక్రాంతి వేడుకలను తిలకిస్తుంటారు. అయితే బంధుమిత్రులు ఉన్నవారు పర్వాలేదు కానీ.. లేని వారికి మాత్రం ఇబ్బందులు ఎదురవుతుంటాయి. అటువంటి సమయంలో ఈ హోం స్టేలు అనేవి ఎంతగానో దోహదపడతాయి. సాధారణంగా ప్రముఖ ఆలయాలు సైతం గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కువగా ఉంటాయి. వాటిని సందర్శించే సమయంలో సైతం వసతి సమస్య ఏర్పడుతుంది. అటువంటి వారికి సైతం హోమ్ స్టేలు ఎంతగానో ఉపయోగపడతాయి.తక్కువ ధరకు పర్యాటకులకు వసతి కల్పించడంతో పాటు.. మహిళా సంఘాలకు ఉపాధి కల్పించాలి అనేది ఈ హోం స్టేల ఏర్పాటు వెనుక ఉన్న ఉద్దేశం. పర్యాటక శాఖ ఆధ్వర్యంలో పట్టణ మహిళా సంఘాలు ఆధ్వర్యంలో పట్టణాల్లో హోం స్టేలు సిద్ధం చేసేలా కసరత్తు జరుగుతోంది. అయితే స్థానికంగా ఉన్న సంస్కృతి, సంప్రదాయాలు వారికి వివరించేలా బాధ్యతను కూడా అప్పగిస్తారు. ఎక్కడో అద్దెకు ఉన్నాం అన్న భావన లేకుండా.. అతిథులు మాదిరిగా ఆతిథ్యం పొందే వీలుగా ఈ హోం స్టేలు ఏర్పాటు చేయనున్నారు. ఎవరైనా ఆసక్తి ఉండి దరఖాస్తు చేసుకుంటే ముందుగా ఆ ఇళ్లను అధికారులు పరిశీలిస్తారు. దరఖాస్తు చేసుకున్న వారి సత్ప్రవర్తన కూడా పరిశీలించనున్నారు. వారిపై ఎలాంటి క్రిమినల్ కేసులు కూడా ఉండకూడదు. అలాగే అతిథులకు సదుపాయాలు, గౌరవంగా వ్యవహరించడం వంటి అంశాలపై నిర్వాహకులకు శిక్షణ ఇవ్వనున్నారు హోమ్ స్టేకు కనీసం ఒక బెడ్ రూమ్ రెండు పడకలతో.. గరిష్టంగా ఆరుగదులు 12 బెడ్లతో ఉండాలి. సదరు ఇంటి యజమాని తన కుటుంబంతో అదే ప్రాంతంలో నివాసం ఉండాలి. ఒకవేళ అనుబంధంగా ఉండే బెడ్, బ్రేక్ ఫాస్ట్ కోసం యజమాని, ప్రమోటర్ అదే ప్రాంతంలో నివా నివాసం ఉండాల్సిన అవసరం లేదు. అటువంటి వారు అతిథులకు అవసరం అయినా సేవలు అందించేందుకు ఒక ప్రతినిధిని నియమించుకోవాల్సి ఉంటుంది. కాగా దాదాపు అన్ని ప్రముఖ పట్టణాల్లో మెప్మా అధికారులు అప్పుడే కసరత్తు ప్రారంభించారు.

# స్థానిక ఎన్నికల్లో వైసిపి వారసులు..

గుంటూరు, ఆగస్టు 24,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్లలో ఒకరకమైన బెంగ కనిపిస్తోంది. వారికి పార్టీ భవిష్యత్ కంటే.. తమ పిల్లల భవిష్యత్తును సెట్ చేయడమే ఒక కర్తవ్యంలా మారింది. క్షేత్రస్థాయిలో పార్టీ పరిస్థితి చూస్తే ఏమంత బాగాలేదు. పైగా అధినేత జగన్మోహన్ రెడ్డి వైఖరి గురించి వారికి తెలియనిది కాదు. అందుకే ఎక్కువ మంది ఇప్పుడు స్థానిక సంస్థల ఎన్నికలపై ఫోకస్ పెడుతున్నారు. : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్లలో ఒకరకమైన బెంగ కనిపిస్తోంది. వారికి పార్టీ భవిష్యత్ కంటే.. తమ పిల్లల భవిష్యత్తును సెట్ చేయడమే ఒక కర్తవ్యంలా మారింది. క్షేత్రస్థాయిలో పార్టీ పరిస్థితి చూస్తే ఏమంత బాగాలేదు. పైగా అధినేత జగన్మోహన్ రెడ్డి



వైఖరి గురించి వారికి తెలియనిది కాదు. అందుకే ఎక్కువ మంది ఇప్పుడు స్థానిక సంస్థల ఎన్నికలపై ఫోకస్ పెడుతున్నారు. అక్కడ పార్టీ పరిస్థితి మెరుగుపడిందా? పర్వాలేదు. లేకుంటే పార్టీని వదిలి సేఫ్ జోన్ లో తమ వారసులను నిలపాలన్న ఆలోచనతో ఉన్నట్లు కనిపిస్తోంది. 2029 ఎన్నికలు దాటితే చాలామంది ఏడుపదుల వయసు దాటుతారు. అప్పటికి తమ వారసుల రాజకీయ భవిష్యత్తు సెట్ అవుతుందా? లేదా? అనే అనుమానంతో ఉన్నారు.ప్రస్తుతం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నేతలుగా ధర్మాన బ్రదర్స్, బొత్స సత్యనారాయణ, తమ్మినేని సీతారాం లాంటి నేతలు ఉన్నారు. మొన్నటి ఎన్నికల్లోనే తమ పిల్లలకు టికెట్లు ఇవ్వాలని ధర్మాన బ్రదర్స్ కోరారు. కానీ అందుకు జగన్ అంగీకరించలేదు. అయితే ఇప్పుడు 2029 ఎన్నికల వరకు వేచి చూసే కంటే.. స్థానిక ఎన్నికల్లోనే తమ పిల్లలను బరిలో దించాలని ధర్మాన బ్రదర్స్ చూస్తున్నట్లు తెలుస్తోంది. ధర్మాన కృష్ణ దాస్ కుమారుడిని జిల్లా పరిషత్ చైర్మన్ గాను.. ధర్మాన ప్రసాదరావు కుమారుడ్ని శ్రీకాకుళం నగరపాలక సంస్థ మేయర్ గాను రంగంలోకి దించాలని భావిస్తున్నట్లు సమాచారం. ప్రత్యక్ష ఎన్నికలు కావడంతో అక్కడ వచ్చే ఓట్ల ప్రభావం, ఫలితాలను అంచనా వేసుకుని 2029 ఎన్నికల నాటికి ఏదో ఒక రాజకీయ నిర్ణయం తీసుకోవాలన్నది ధర్మాన బ్రదర్స్ ఆలోచనగా తెలుస్తోంది.శాసనమండలిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పక్ష నాయకుడిగా ఉన్నారు బొత్స సత్యనారాయణ. ప్రస్తుతం ఆయన అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. అయినా సరే పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు. దానికి కారణం వారసులను రాజకీయంగా సెట్ చేయడమే. కుమార్తెతో పాటు కుమారుడు ఇద్దరూ వైద్యులే. కానీ ఇంతవరకు వారు పొలిటికల్ గా సెట్ కాలేదు. అందుకే తన కుమార్తె డాక్టర్ అనూషను జిల్లా పరిషత్ చైర్మన్ గాను.. కుమారుడు సందీప్ ను చీపురుపల్లి ఎమ్మెల్యే గారు చూడాలనుకుంటున్నారు బొత్స. ఇప్పుడు ప్రత్యక్ష ఎన్నికలు కావడంతో తన కుమార్తె పేరును జిల్లా పరిషత్ చైర్పర్సన్ పదవి కోసం జగన్ ఎదుట ప్రతిపాదన పెట్టారు. మరోవైపు తాను ఎంపీగా పోటీ చేయాలనుకుంటే తన కుమారుడికి జిల్లా పరిషత్ పదవి ఇవ్వాలని కోరుతున్నారు తమ్మినేని. అయితే ఈ సీనియర్లంతా అంతిమంగా ఒకటే ఆలోచన చేస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీ ఓట్లు, గ్రాఫ్ పెరిగితే పరవాలేదు.. లేకుంటే మాత్రం పార్టీ నుంచి బయటకు వెళ్ళిపోవడమనే నిర్ణయానికి వచ్చే అవకాశం ఉంది. చూడాలి మరి ఏం జరుగుతుందో..

# రోడ్ల మీద గ్రీన్ ఈవీ బస్సు

తిరుపతి, ఆగస్టు 24, ఏపీఎస్ఆర్టీసీ కన్వెర్షన్ ఏసీ ఇంద్ర బస్సు రోడ్డెక్కింది. పుణెకు చెందిన కల్యాణి పవర్‌ట్రైన్ లిమిటెడ్ సంస్థ పాత సూపర్ లగ్జరీ బస్సును విజయవాడలోని వర్క్‌షాప్‌లో విద్యుత్ బస్సుగా మార్చింది. విజయవాడతో పాటుగా తిరుపతిలో పలు దశల్లో ట్రయల్ రన్ నిర్వహించారు.. తాజాగా ఈ గ్రీన్ ఇంద్ర ఏసీ విద్యుత్ బస్సును తిరుపతి నుంచి కాణిపాకానికి నడివింది. ఆంధ్రప్రదేశ్‌లో మహిళలకు ఉచిత బస్సు పథకం అమలవుతోంది.. దీంతో బస్సుల్లో ఆక్యుపెన్సీ పెరిగింది. ఈ కారణంగా అదనంగా బస్సులు అవసరమయ్యాయి.. కేంద్రం సహకారంతో రాష్ట్రానికి విద్యుత్ బస్సులు విడతలవారీగా వస్తున్నాయి. కొత్త బస్సులతో పాటుగా ఏపీఎస్ఆర్టీసీ మరో వినూత్నమైన ఆలోచన చేసింది.. పాత బస్సుల్ని ఏసీ ఈవీ బస్సులుగా మారుస్తోంది. పాత సూపర్‌లగ్జరీ బస్సును పుణెకు చెందిన కల్యాణి పవర్‌ట్రైన్ లిమిటెడ్ సంస్థ తక్కువ ఖర్చుతో రెట్రోఫిట్మెంట్ ద్వారా గ్రీన్ ఇంద్ర ఏసీ విద్యుత్ బస్సుగా మార్చేశారు. ఈ బస్సును తిరుపతి నుంచి కాణిపాకానికి అందుబాటులోకి తీసుకొచ్చారు.ఈ విద్యుత్ బస్సు రెండు నెలల క్రితం విజయవాడ నుంచి తిరుపతికి తీసుకొచ్చారు. అనంతరం బస్సుకు సంబంధించిన రిజిస్ట్రేషన్, రోడ్డు కన్వెర్షన్ సహా అవసరమైన అనుమతులు తీసుకున్నారు. జులై 24న ఈ బస్సును తిరుపతి నుంచి కాణిపాకం ట్రయల్ రన్ నిర్వహించారు.. ఆ తర్వాత బస్సును రెగ్యులర్ సర్వీసుగా ప్రారంభించాలని భావించారు. కానీ ప్రారంభోత్సవం వాయిదా పడుతూ వస్తోంది.. దీంతో ఆర్టీసీ అధికారులు ఈ బస్సు డిపోలో ఖాళీగా ఉంటుందని గమనించారు. ఇలా ఖాళీగా ఉంచే బదులు ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకొస్తే మంచిదని భావించారు.ఈ నెల 16న కాణిపాకానికి ఈ బస్సు రెండు ట్రిప్పులు నడిచింది.. ఆ సమయంలో కొన్ని లోపాలు గుర్తించారు. ఈ నెల 17న ఈ బస్సును గ్యారేజీకి తీసుకెళ్లి లోపాలను సరిచేశారు. ఈ విద్యుత్ బస్సు మంగళవారం రోజు తిరుపతి నుంచి కాణిపాకానికి 22మంది ప్రయాణికులతో బయలదేరి వెళ్లింది. అనంతరం కాణిపాక నుంచి చిత్తూరు వెళ్లి అక్కడ అవసరమైన కొన్ని తనిఖీలు చేసిన తర్వాత మళ్లీ 20మంది ప్రయాణికులతో తిరుపతి చేరుకుంది. మొత్తం మీద ఏపీఎస్ఆర్టీసీ చేసిన ప్రయోగం విజయవంతం అయ్యింది. గ్రీన్ ఇంద్ర ఏసీ బస్సు అందరిని ఆకట్టుకుంటోంది.పాత సూపర్ లగ్జరీ బస్సును విజయవాడలోని వర్క్‌షాప్‌కు తరలించి విద్యుత్ బస్సుకు అవసరమైన మార్పులు చేశారు. రూ.90 లక్షలతో గ్రీన్ ఇంద్ర బస్సుగా మార్చారు. విజయవాడలోనే అవసరమైనన అన్ని ట్రయల్ రన్స్ నిర్వహించారు. అనంతరం ఈ ఏడాది జూన్ నెలలో ఈ బస్సును విజయవాడ నుంచి తిరుపతికి పంపించి ట్రయల్ రన్ నిర్వహించారు. ఈ బస్సు గంటన్నరలోనే ఛార్జ్ అవుతుంది.. గంటకు 80 కిలోమీటర్ల వేగంతో వెళుతుంది. పాత బస్సుల్ని అలా వదిలేయకుండా ఇలా విద్యుత్ బస్సులుగా మారిస్తే బావుంటుందనే ఆలోచన చేస్తున్నారు. మొత్తం మీద ఆర్టీసీ గ్రీన్ ఇంద్ర బస్సు అందుబా?టులోకి వచ్చింది.




# టెంపుల్స్ కు అనుసంధాన రోడ్లు

నెల్లూరు, ఆగస్టు 24,ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రత్యేక చొరవతో.. రాష్ట్రంలోని ప్రముఖ ఆలయాలకు రోడ్ల అనుసంధాన ప్రక్రియ వేగంగా జరుగుతోంది. రాష్ట్రంలోని100కుపైగా ప్రధాన క్షేత్రాలకు గ్రామీణ రోడ్ల అనుసంధానం చేపడుతున్నారు. రూ.120 కోట్లతో 205 కిలోమీటర్ల పొడుగున ప్రధాన ఆలయాలకు అనుసంధాన రహదారులు నిర్మిస్తున్నారు. ఐ.ఎస్.జగన్నాథపురం, అహోబిలం వంటి క్షేత్రాలకు గ్రామీణ రహదారులను అనుసంధానిస్తు?న్నారు. వీటిలో 40 శాతం రోడ్లు ఇప్పటికే నిర్మాణం పూర్తి చేసుకున్నాయి.ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రత్యేక చొరవతో రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న పలు దేవాలయాలకు రహదారుల నిర్మాణం జరుగుతోంది. క్షేత్రస్థాయి పర్యటనల సమయంలో సరైన రహదారి సౌకర్యం లేని దేవాలయాలను ఆయన గుర్తించారు. కొన్ని ఆలయాల దుస్థితిని ప్రజలు వినతపత్రాల రూపంలో పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ నేపథ్యంలో దేవుని దర్శనానికి వెళ్లే దారి లేక భక్తులు పడుతున్న ఇబ్బందులను తొలగించాలని పవన్ కళ్యాణ్ సంకల్పించారు. పంచాయతీరాజ్ శాఖ ద్వారా వందకు పైగా ప్రధాన క్షేత్రాలను 205 కిలోమీటర్ల పొడుగున రోడ్లతో అనుసంధానించే ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, సాస్కీ నిధులతో వీటి నిర్మాణం చేపడుతున్నారు.శ్రీసత్యసాయి బాబా శతజయంతి ఉత్సవాల సందర్భంగా పుట్టపర్తి అనుసంధాన రోడ్ల నిర్మాణానికి పవన్ కళ్యాణ్ రూ.30 కోట్లు కేటాయించారు. ఈ పనులు అత్యంత వేగంగా పూర్తి చేసేలా ఎప్పటికప్పుడు సూచనలు చేస్తున్నారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు.. రూ. 120 కోట్ల వ్యయంతో రహదారులు నిర్మిస్తు?న్నారు. వీటిలో ఇప్పటికే 26 శాతం నిర్మాణం పూర్తి చేసుకుని ప్రారంభం కోసం సిద్ధంగా ఉన్నాయి. మరో 40 శాతం రహదారులు యాభై శాతం పనులు పూర్తి చేసుకున్నట్లు అధికారులు వెల్లడించారు.అంతర్వేది, అహోబిలం, మదనపల్లి గట్టు వెంకటరమణ స్వామి ఆలయం,దేవరాయ నల్లగంగమ్మ ఆలయం, పుడియగిరి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి క్షేత్రం ఘాట్ రోడ్డు, సత్యవేడు నియోజకవర్గం పరిధిలోని సింగిరికోన, సోమేశ్వరం తలుపులమ్మలోవ మార్గం, ఐ.ఎస్ జగన్నాథపురం ఘాట్ రోడ్లు నిర్మాణం పూర్తయ్యాయి. ఈ నేపథ్యంలో త్వరలోనే పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా వీటిని ప్రారంభించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. సాస్కీ నిధులతో చేపట్టిన వివిధ రహదారుల పనులు వివిధ స్థాయిల్లో పురోగతిలో ఉన్నాయి. శ్రీ సత్యసాయి జిల్లాలో దాదాపు 72 కిలోమీటర్ల రోడ్లు సైతం వివిధ దశల్లో సనులు కొనసాగుతున్నాయి.పుణ్య క్షేత్రాలకు వెళ్ళే రోడ్ల నాణ్యతా ప్రమాణాల విషయంలో శ్రద్ధ వహించాలని పవన్ కళ్యాణ్ అధికారులకు స్పష్టం చేశారు. పంచాయతీరాజ్ శాఖ నిర్మించే రోడ్లు భక్తులకు సుదీర్ఘ కాలం ఉపయోగపడాలని సూచించారు. క్షేత్ర స్థాయి పర్యటనల్లో నిర్మాణం పూర్తి చేసుకున్న ఆలయాల రోడ్ల నాణ్యతను స్వయంగా పరిశీలించి, భక్తులకు అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు.

# :ఇంటింటా తెలుగుదేశం కార్యక్రమం లో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మాధవ స్వామి దేశాయ్

నందవరం,ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు మరియు ఎమ్మిగనూరు శాసనసభ్యులు గౌరవనీయులు డాక్టర్ బి.వి జయ నాగేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు మరియు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ దేశాయ్ మాధవరావు నందవరం గ్రామ అధ్యక్షులు దేవల భీమేష్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 45 రోజుల ఇంటింటా తెలుగుదేశం కార్యక్రమంలో నందవరం మండలం నందవరం గ్రామ లో బిసి కాలనీ లో 35 బూత్ లో ఇంచార్జి మోహన్ ఈ సందర్భంగా గ్రామ ప్రజలతో నేరుగా మమేకమై వారి అభిప్రాయాలను తెలుసుకుంటూ,కూటమి ప్రభుత్వం రెండు సంవత్సరాల్లో సాధించిన అభివృద్ధి,ప్రజలకు అందించిన సంక్షేమ ఫలితాలను వివరించారు.ఈ సందర్భంలో గ్రామంలో ఒక హోటల్లో జరిగిన సంఘటన గతంలో యువగళం పాదయాత్రలో నారా లోకేష్ ఆ హోటల్ కి రావడంతో టిఫిన్ చేసినాడు అని గతంలో ప్రభుత్వం మాకు కులాయి కేటాయించలేదు అని ఆ హోటల్ యజమాని వాళ్ళు తెలియజేయడం జరిగింది మాకు దయచేసి ఈ ప్రభుత్వంలో మాకు కొళాయిన కేటాయించాలని హోటల్ యజమాని బాధాకరంగా తెలియజేశారు కుటుంబానికి ఇంటింటా తెలుగుదేశం కరపత్రాలను అందజేస్తూ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ప్రజలకు తెలియజేశారు.ఈ కార్యక్రమం ఈ కార్యక్రమంలో పాల్గొన్న బూత్ ఇంచార్జ్ లో బెస్ట్ ఈరన్న డీలర్ మల్లికార్జున వెంకటేశ్వర్లు డాక్టర్ శ్రీనివాసులుచిన్నపోతప్ప,మోహన్,వడ్డే మురళి మండల నాయకులు మరియు. యువ నాయకులు గ్రామ నాయకులు కార్యకర్తలు తదుపరి పాల్గొన్నారు.

# గన్నవరంలో ఉపరాష్ట్రపతికి ఘన స్వాగతం

గన్నవరం,గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్న భారత ఉప రాష్ట్రపతి సిపి రాధాకృష్ణన్. రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మంత్రి కొలుసు పార్థసారథి, ఎమ్మెల్యేలు యార్లగడ్డ వెంకట్రావు, బోడే ప్రసాద్, వర్ల కుమార్ రాజా, శాసనమండలి చీఫ్ విప్ పంచుమర్తి అనూరాధ, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ పాల్గొన్నారు. తరువాత ఉప రాష్ట్రపతి గన్నవరం నుంచి నూజివీడు నియోజకవర్గం ముసునూరు బయలుదేరారు.

## శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం అభివృద్ధికి సి.బెళగల్ వాస్తవ్యుల విరాళం.



విభారే న్యూస్ ఆగస్టు 24 కౌతాళం..కర్నూలు జిల్లా సి బెళగల్ వాస్తవ్యులు సోమవారం రోజు శ్రీమతి మంగమ్మ శ్రీ స్వామివారి దేవాలయ అభివృద్ధి కొరకు ? 74,905/- రూపాయలు విరాళముగా చెల్లించి ఉన్నారు. వారికి దేవస్థానం వారు శ్రీ స్వామి వారి శేష వస్త్రములు లడ్డు ప్రసాదములు, బాండ్ పేపర్ ఇచ్చి దర్శనం కల్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో దేవస్థాన పర్యవేక్షకులు కే. వెంకటేశ్వరరావు పాల్గొనడం జరిగినది.

## విజ్ఞాన జ్యోతి శిక్షణ కార్యక్రమం 5వ రోజు లింగ సమానత్వం...



విభారే న్యూస్ ఆగస్టు 24 ఎమ్మిగనూరు..సిడిపిఓ మేడం ఆధ్వర్యంలో 5వ రోజు శిక్షణ కార్యక్రమం భాగంగా లింగ భావన లైంగికత లింగ మూస పద్ధతులు లింగ సమానత్వం సామాజికరణ మొదలైన అంశాలపై అ అంగన్వాడీ టీచర్లకు శిక్షణ ఇవ్వడం జరిగింది ఈ శిక్షణ కార్యక్రమంలో సిడిపిఓ మేడం ఎంఈఓ సార్ వాళ్లు సూపర్వైజర్లు డిఆర్పిసి మొదలైన వాళ్ళు పాల్గొనడం జరిగింది.

## ఎస్ఐఆర్‌పై పరిశీలన--



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఆగస్టు 24: జిల్లాలో ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ పి. ప్రశాంతి, ఐఏఎస్ ఆగస్టు 25, 26 తేదీల్లో పర్యటించనున్నట్లు జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా తెలిపారు. ఆగస్టు 25న ఆళ్లగడ్డ, శ్రీశైలం, నంద్యాల నియోజకవర్గాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలించనున్నారు. సాయంత్రం 4.30 నుంచి 5.30 గంటల వరకు నంద్యాల ఆర్అండ్‌బీ అతిథి గృహంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించనున్నారు. ఆగస్టు 26న ఉదయం ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలతో సమీక్ష నిర్వహించి ఎస్ఐఆర్ పురోగతిని పరిశీలించనున్నారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, కాలపరిమితికి అనుగుణంగా ప్రక్రియను పారదర్శకంగా పూర్తి చేయడానికి అధికారులకు సూచనలు ఇవ్వనున్నారు.

## ప్రజా ఫిర్యాదులకు సత్వర పరిష్కారం--

**పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం--**

**జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్--**

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఆగస్టు 24: జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ సునీల్ షొరాణ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో 113 ఫిర్యాదులు స్వీకరించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల సమస్యలను ఎస్పీ స్వయంగా విని, చట్ట పరిధిలో పరిష్కరించి న్యాయం చేస్తామని భరోసా కల్పించారు. సంబంధిత పోలీసు అధికారులు ఫిర్యాదులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని, సమస్యలు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం చూపాలని ఎస్పీ ఆదేశించారు. తీసుకున్న చర్యల వివరాలను జిల్లా పోలీస్ కార్యాలయానికి పంపాలని సూచించారు.

## సమస్యల పరిష్కారానికి ప్రజావేదిక--

**ప్రతి సోమవారం ప్రజావేదిక: అసిస్టెంట్ కమిషనర్---**




విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఆగస్టు 24-: ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటికి సత్వర పరిష్కారం చూపేందుకు నంద్యాల మున్సిపల్ కార్యాలయంలో ప్రతి సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ కె. కళ్యాణి బాయ్ తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారుల దృష్టికి నేరుగా తీసుకువచ్చేందుకు ప్రజావేదిక ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆమె పేర్కొన్నారు. తాగునీరు, పారిశుద్ధ్యం, డ్రైనేజీ, వీధి దీపాలు, రహదారులు, పన్నులు, భవన నిర్మాణాలు తదితర సమస్యలను ప్రజలు ఈ వేదిక ద్వారా తెలియజేయవచ్చన్నారు. ప్రతి సోమవారం మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావేదికకు ప్రజలు తమ సమస్యలను లిఖితపూర్వకంగా అందజేయాలని సూచించారు. అందిన ఫిర్యాదులను సంబంధిత అధికారులకు పంపించి, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కళ్యాణి బాయ్ తెలిపారు. సమస్యల పరిష్కారంలో జాప్యం లేకుండా అధికారులు బాధ్యతతో పనిచేసేలా చర్యలు చేపడుతున్నామని చెప్పారు. ప్రజలు మున్సిపల్ కార్యాలయానికి వచ్చి తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకువచ్చి, ప్రజావేదికను సద్వినియోగం చేసుకోవాలని అసిస్టెంట్ కమిషనర్ కోరారు.

## పేదలకు న్యాయం చేయాలి--

**ఉపాధి హామీ కొనసాగించాలి--**

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఆగస్టు 24-నంద్యాల పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి తహసీల్దార్ శ్రీనివాసులుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. బాబా ఫకృద్దీన్ మాట్లాడుతూ పేదలకు సామాజిక న్యాయం, ఆత్మగౌరవం కల్పించాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదల సంక్షేమాన్ని విస్మరిస్తున్నాయని విమర్శించారు. కొత్తగా తీసుకొచ్చిన వి.బి.జి. రామ్‌జీ చట్టాన్ని రద్దు చేసి, పాత గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని కోరారు. ఉపాధి కూలీలకు పెండింగ్‌లో



ఉన్న కూలి బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లో మూడు సెంట్లు, పట్టణాల్లో రెండు సెంట్ల ఇళ్ల స్థలాలు ఇచ్చి, ఇంటి నిర్మాణానికి రూ. 5 లక్షలు అందించాలని కోరారు. ప్రభుత్వ భూములను పేదలకు పంచి, 22ఏలో ఉన్న భూములకు అర్హులైన పేదలకు పట్టాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కరువు పరిస్థితుల్లో పేద కుటుంబాలకు ఆర్థిక సాయం అందించి, తక్షణమే ఉపాధి పనులు ప్రారంభించాలని కోరారు. అర్హులైన నిరుపేదలందరికీ రేషన్ కార్డులు, పింఛన్లు మంజూరు చేయాలని, అటవీ హక్కుల చట్టాన్ని సక్రమంగా అమలు చేసి గిరిజనులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి కె. ప్రసాద్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జి. హరినాథ్, రాష్ట్ర సమితి సభ్యురాలు జి. లక్ష్మీదేవి, డిహెచ్‌పిఎస్ జిల్లా కార్యదర్శి ప్రభాకర్, రైతుసంఘం జిల్లా కార్యదర్శి జి. సోమన్న, ఏఐటీయూసీ పట్టణ అధ్యక్షుడు డి. శ్రీనివాసులు, భూముల శ్రీనివాసులు, సుశీలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## దొంగతనాల కేసులు ఛేదింపు--

**రూ.27 లక్షల విలువైన బంగారు, వెండి ఆభరణాలు స్వాధీనం--**

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఆగస్టు 24: గోస్పాడు పోలీస్‌స్టేషన్ పరిధిలో ఇళ్లకు తాళాలు వేసి ఉన్న సమయంలో దొంగతనాలకు పాల్పడుతున్న ముగ్గురు అంతర్‌జిల్లా దొంగలను పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి 173.540 గ్రాముల బంగారు ఆభరణాలు, సుమారు 20 తులాల వెండి ఆభరణాలు, మోటార్‌సైకిల్‌ను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న ఆభరణాల విలువ సుమారు రూ. 27 లక్షలు. గోస్పాడు మండలం ఎస్.కూలూరు గ్రామంలో 2025 జూలై 3న జరిగిన చోరీ కేసు దర్యాప్తులో లభించిన విశ్వసనీయ సమాచారంతో ఈ అరెస్టులు చేపట్టారు. గోస్పాడు మండలం సాంబవరం మెట్ట వద్ద చాబోలు మదార్‌సా వెంచర్‌లో ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకుని విచారించగా గోస్పాడు, రేవనూరు, నంద్యాల తాలూకా పరిధితో పాటు




కడప జిల్లా వల్లూరు పోలీస్‌స్టేషన్ పరిధిలోనూ చోరీలకు పాల్పడినట్లు వెల్లడైంది. అరెస్టయిన వారిలో కడప జిల్లా ఒంటిమిట్ట మండలం కొత్తమాధవరం గ్రామానికి చెందిన నాగలూరు ఆదినారాయణ (40), నాగలూరు యేసేబు అలియాస్ తేజ (27), నాగలూరు శివ అలియాస్ శివకుమార్ (26) ఉన్నారు. నేరాలకు ఉపయోగించిన హీరో స్ప్లెండర్ మోటార్‌సైకిల్‌ను కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్, ఆదేశాలతో ఏఎస్పీ సుస్మిత, పర్యవేక్షణలో రూరల్ సీఐ శ్రీనివాసులు రెడ్డి, గోస్పాడు ఎస్ఐ పి.సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం ఈ కేసును ఛేదించింది. సిబ్బందిని ఎస్పీ అభినందించారు. ప్రజలకు విజ్ఞప్తి: అపరిచిత వ్యక్తులు ఇళ్ల పరిసరాల్లో అనుమానాస్పదంగా సంచరిస్తే వారి వివరాలు, వాహన నంబర్లను గమనించి వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని పోలీసులు సూచించారు. ఇళ్లకు తాళం వేసి దూరంగా వెళ్లే సమయంలో విలువైన ఆభరణాలను బ్యాంకు లాకర్లలో భద్రపరచుకోవాలని కోరారు.

## ప్రజా ఆస్తులు కాపాడాలి--

**తాత్కాలిక కలెక్టరేట్‌ను తరలించాలి--**

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఆగస్టు 24: ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం నుంచి తాత్కాలిక కలెక్టరేట్‌ను తక్షణమే తరలించి, పరిశోధనా కేంద్రాన్ని పూర్తిస్థాయిలో వ్యవసాయ పరిశోధనకు వినియోగించాలని అఖిలపక్ష ఐక్యవేదిక డిమాండ్ చేసింది. అలాగే నూనెపల్లె మార్కెట్ యార్డులో రాజకీయ పార్టీకి కేటాయించిన రెండు ఎకరాల భూమిని రద్దు చేయాలని కోరింది. ఈ మేరకు సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఐక్యవేదిక కన్వీనర్ ఏరువ రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో నాయకులు జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియాకు రెండు పిటిషన్లు సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ 125 ఏళ్ల వ్యవసాయ పరిశోధనా వారసత్వం కలిగిన ఆర్ఏఆర్ఎస్‌లో ఐదేళ్లుగా కలెక్టరేట్ కొనసాగడం వల్ల పరిశోధనా వాతావరణం దెబ్బతింటోందన్నారు. ప్రయోగశాలలు, పరిశోధనా మౌలిక వసతులను తిరిగి రైతుల ప్రయోజనాల కోసం వినియోగించాలని కోరారు. మార్కెట్ యార్డు భూమిని రాజకీయ పార్టీకి కేటాయించడాన్ని రద్దు చేసి, గోదాములు, శీతల గిడ్డంగులు, ఈ-వ్యాపారం వంటి రైతు వసతులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా ఆస్తులు ఏ రాజకీయ పార్టీకి చెందినవి కావని, ప్రజల ఆస్తులను కాపాడటం ప్రభుత్వ బాధ్యత అన్నారు. ప్రభుత్వం సానుకూలంగా స్పందించకపోతే ప్రజల్లోకి వెళ్లి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## జలధార పనులు వేగవంతం--

**గడువులోగా పూర్తి చేయాలి--**




విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఆగస్టు 24: జలధార?జలహారతి పనులను వేగవంతం చేసి, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా అధికారులను ఆదేశించారు. సోమవారం పీజీఆర్ఎస్ హాలులో తాగునీరు, జలధార?జలహారతి పనుల పురోగతిపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. తొలి విడతలో జిల్లాలో 2,103 పనులు పూర్తి చేసి జాతీయ స్థాయిలో ప్రశంసలు పొందినట్లు కలెక్టర్ తెలిపారు. రెండో విడతలో మంజూరైన పనులను వెంటనే ప్రారంభించి, ప్రతి పనికి భౌగోళిక గుర్తింపు పూర్తి చేసి, ఫొటోలను సంబంధిత యాప్‌లో నమోదు చేయాలన్నారు. ఆత్మకూరు, నంద్యాల, బండి ఆత్మకూరు, గోస్పాడు, మిత్తూర్ మండలాల్లో పనులకు పురోగతి లేకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, అవసరమైతే గ్రామపంచాయతీ నిధులతో సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు.

## అర్జీలు గడువులోగా పరిష్కరించాలి--

**పెండింగ్ ఫిర్యాదులు వెంటనే పరిష్కరించాలి--**



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఆగస్టు 24: ప్రజా పరిష్కార వేదికలో స్వీకరించిన అర్జీలను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమీక్షలో ఆమె మాట్లాడుతూ జిల్లాలో 4,543 పీజీఆర్ఎస్ ఫిర్యాదులు పెండింగ్‌లో ఉండగా, 76 అర్జీలు తిరిగి తెరవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. అర్జీలు గడువు దాటకుండా పరిష్కరించాలని, తిరిగి తెరిచిన అర్జీలను తక్షణమే పరిష్కరించాలని సూచించారు. ఆత్మకూరు పరిధిలో 527, నంద్యాల పరిధిలో 591 రీ-ఓపెన్ అర్జీలు ఉన్నాయని తెలిపారు. ఫిర్యాదుదారులకు సమగ్ర సమాధానాలు ఇవ్వకపోవడం వల్లే అర్జీలు తిరిగి వస్తున్నాయని పేర్కొన్నారు. వచ్చే వారంలోగా పెండింగ్ అర్జీలన్నింటినీ పరిష్కరించాలని ఆదేశించారు. రెవెన్యూ క్లినిక్స్‌కు 160 అర్జీలుభూ సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న రెవెన్యూ క్లినిక్స్‌కు 160 దరఖాస్తులు వచ్చాయని కలెక్టర్ తెలిపారు. వీటిలో అసైన్డ్ భూములు, భూ ఆక్రమణలకు సంబంధించి 61, రెవెన్యూ కోర్టు, ఆర్ఓఆర్‌కు 41, దేవాదాయ, వక్ఫ్ భూములకు 19, చుక్కల భూములు, 22-ఎకు 16, సర్వే, రీ-సర్వేలకు 13, అడంగల్ సవరణలకు 7, ఇతర రెవెన్యూ సేవలకు 3 దరఖాస్తులు ఉన్నాయని వివరించారు.

## శాంతిరామ్‌తో ఆత్మీయ భేటీ--

**పలు అంశాలపై మారెడ్డి రామయ్య చర్చ--**

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఆగస్టు 24-: ప్రముఖ శాంతిరామ్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ మిద్దె శాంతిరామ్‌ను జనసేన పార్టీ నాయకుడు, మెగా యూత్ ఫోర్స్ శ్రీశైలం నియోజకవర్గ కన్వీనర్ మారెడ్డి రామయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డాక్టర్ మిద్దె శాంతిరామ్‌తో రామయ్య ఆత్మీయంగా మాట్లాడారు. విద్యారంగంతో పాటు యువతకు మెరుగైన అవకాశాలు కల్పించడం, సామాజిక సేవా కార్యక్రమాలు, ప్రజలకు ఉపయోగపడే పలు అంశాలపై ఇరువురు చర్చించారు. విద్యాసంస్థల ద్వారా విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేయడంతో పాటు సమాజ సేవలో శాంతిరామ్ చేస్తున్న కృషిని రామయ్య అభినందించారు. యువత విద్యతో పాటు సేవా బ ా ఎ ా ని ్ పెంపొందించుకుని సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ భేటీ ఎంతో ఆత్మీయ వాతావరణంలో సాగిందని, పలు సామాజిక అంశాలపై శాంతిరామ్‌తో చర్చించడం సంతోషంగా ఉందని మారెడ్డి రామయ్య తెలిపారు.



EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY **AVULA VIJAYA BHASKARA REDDY** PRINTED AT **SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190**